# ప్రభాత సమాచారం

ఆదిలాబాద్ Digital Edition

https: epaper. prabhathasamacharam.com

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ సోమవారం | 16 మార్చి 2026 | ■ 10 పేజీలు





10

- జిల్లాలో సరిపడా గ్యాస్, పెట్రోల్ నిల్వలు
- స్టాక్ వివరాలు బోర్డులపై ప్రదర్శించాలి
- రోజుకు రెండు వేల బుకింగ్స్ పూర్తి చేయాలి
- విద్యాసంస్థలు, హాస్టళ్లకు ప్రాధాన్యత
- ముమ్మర తనిఖీలకు ఆదేశం
- రెవెన్యూ, పౌరసరఫరాలు, మున్సిపల్ అధికారులతో ప్రత్యేక బృందాలు
- కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ హరిత...

# గ్యాస్ కృత్రిమ కొరత సృష్టిస్తే వేటు

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

ఒకవైపు దేశం 5-జీ వేగంతో దూసుకుపోతుంటే, మరోవైపు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మారుమూల గిరిజన గూడలు నేటికీ కనీస కమ్యూనికేషన్ సౌకర్యాలకు నోచుకోవడం లేదు. ఫోన్ మాట్లాడాలన్నా, ఉపాధి హామీ ఫోటో అప్‌లోడ్ చేయాలన్నా ప్రాణాలకు తెగించి చెట్లు, గుట్టలు ఎక్కాల్సిందే. కేంద్రం ప్రతిష్టాత్మకంగా తెచ్చిన పీఎం జన్మన్ పథకం కాగితాలకే పరిమితం కావడంతో ఏజెన్సీ ప్రాంతాల్లో 'హలో' అన్న పిలుపు గాలిలోనే కలిసిపోతోంది. ఇంద్రవెల్లి మండలంలోని సమాకా గ్రామ పంచాయతీ పరిధిలోని పాటగూడ, రాముగూడ, మరోతిగూడతో పాటు పలు గూడలకు ఈ సౌకర్యం లేకపోవడంతో గూడ లకు రెండు కిలోమీటర్ల దూరంలోని గుట్టపైకి, లేదా చెట్లను ఎక్కి 108 అంబులెన్స్‌తో పాటు బయట వారికి ఫోన్ ద్వారా సమాచారాన్ని పంపిస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు పోస్ట్ ఆఫీస్ అకౌంట్లు తీసేందుకు, ఇంటి బిల్లులు అందించేందుకు లబ్దిదారులతో పాటగూడ గుట్టను ఎక్కి తీసుకోవలసిన పరిస్థితి ఉంది.

## హలో.. హలో.. వినిపిస్తుందా..?

# కొండెక్కితేనే సిగ్నల్..!



- గిరిజన గూడల్లో 'సిగ్నల్' కష్టాలు
- పీఎం జన్మన్ పథకం ఊసేది?
- డిజిటల్ యుగంలోనూ 'దూర'సంచారం
- గిరిజన గ్రామాల్లో అందని అంతర్జాలం!
- గిరిజన గ్రామాల్లో టవర్లు లేవు.. సిగ్నళ్లు రావు
- ఉపాధి కూలీలకు తప్పని 'నెట్' తిప్పలు!
- అందని ద్రాక్షలా పీఎం జన్మన్ యోజన
- రెండేళ్లు గడిచినా ప్రారంభంకాని టవర్ల ఏర్పాటు
- ఐటీడీఏ నివేదికలు ఇచ్చినా కదలని వైనం.
- ప్రాణం మీదికి వస్తే పరుగులు తీయాల్సిందే
- 108 అంబులెన్స్‌కు ఫోన్ చేయాలన్నా రెండు కిలోమీటర్ల నడక
- అనునిత్యం ఉపాధి హామీ కూలీలకు ఫొటో కష్టాలు
- ఆన్‌లైన్‌లో అటెండెన్స్ పడక 'ఉపాధి' వేతనాలకు దూరం
- సిగ్నల్ కోసం చెట్టెక్కుతున్న ఫీల్డ్ అసిస్టెంట్లు.
- నిర్మాణం పూర్తయినా 'నిశ్శబ్దమే'
- కొన్ని చోట్ల టవర్లు ఉన్నా రాని సిగ్నల్
- అధికారుల పర్యవేక్షణ లోపంతో అవస్థలు




07





## గ్రామాల అభివృద్ధికే ప్రగతి ప్రణాళిక

ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



### క్యాతనపల్లి మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగురవేస్తాం

మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీపై బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తామని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తెలిపారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో మెజారిటీ స్థానాలు బీఆర్ఎస్-సీపీఐ కూటమి గెలుచు కుందని పేర్కొన్నారు. మెజారిటీ స్థానాలు గెలుచుకున్నప్పటికీ చైర్‌పర్సన్ ఎన్ని జరకుండా కాంగ్రెస్ కుట్రలు పన్నుతుందని విమర్శించారు.

# చెరువులకు 'పునరుజ్జీవం'

- మన చెరువులు - మన ప్రగతి
- మున్సిపల్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి
- 'అమృత్ 2.0'తో చెరువులకు పూర్వవైభవం
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్
- చెరువుల సుందరీకరణకు శ్రీకారం
- ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావుతో కలిసి శంకుస్థాపన

ప్రభాత సమాచారం, మంచిర్యాల ప్రతినిధి

జిల్లాలో చెరువులకు పూర్వ వైభవం తీసుకువచ్చే విధంగా చెరువుల పునరుజ్జీవ పనులు చేపట్టడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాముని చెరువు, నస్పూర్ మండల కేంద్రంలోని చెరువుల పునరుజ్జీవ పనులకు మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ సాగర్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్యలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అమృత్ 2.0 పథకం క్రింద మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాముని చెరువు, నస్పూర్ మండల కేంద్రంలోని చెరువు పునరుజ్జీవ పనులు చేపట్టడం జరిగిందన్నారు.



2

# కార్పొరేట్ కొమ్ముకాస్తున్న బీజేపీ

10

- అదానీ, అంబానీల కోసం అటవీ భూముల ధారాదత్తం
- లేబర్ కోడ్స్‌ను అమలు చేయమని తీర్మానం చేయాలి
- యుద్ధాల సాకుతో నిత్యావసరాల ధరల పెంపు
- ఉపాధి పథకం హామీ నిర్వీర్యంపై ఆగ్రహం
- సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు..




కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశ సంపదను పది మంది ధనవంతులకు కట్టబెడుతూ, సామాన్యులను విస్మరిస్తోందని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు నిప్పులు చెరిగారు. ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన సెమినార్‌కు హాజరై ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల జరుగుతున్న నష్టాన్ని, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రం తెచ్చిన 'లేబర్ కోడ్స్'ను అమలు చేయమనిఅసెంబ్లీలో తీర్మానం చేయాలన్నారు.



# చెరువులకు 'పునరుజ్జీవం'
# అభివృద్ధికి సరికొత్త రూపం!





- మన చెరువులు - మన ప్రగతి
- మున్సిపల్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి
- 'అమృత్ 2.0'తో చెరువులకు పూర్వవైభవం
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్
- చెరువుల సుందరీకరణకు శ్రీకారం
- ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావుతో కలిసి శంకుస్థాపన

**మంచిర్యాల, మార్చి 15 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో చెరువులకు పూర్వ వైభవం తీసుకువచ్చే విధంగా చెరువుల పునరుజ్జీవ పనులు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాముని చెరువు, నస్పూర్ మండల కేంద్రంలోని చెరువుల పునరుజ్జీవ పనులకు మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమసాగర్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్యలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అమృత్ 2.0 పథకం క్రింద మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాముని చెరువు, నస్పూర్ మండల కేంద్రంలోని చెరువు పునరుజ్జీవ పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. చెరువులలో నీళ్ల నిండేలా చెరువులకు పూర్వ వైభవం కల్పించేలా ప్రభుత్వం పునరుజ్జీవ చర్యలు చేపడుతుందని తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధిలో భాగంగా అనేక చర్యలు చేపట్టడం జరుగుతుందని, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు సమన్వయంతో కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్యం, త్రాగునీరు, కనీస మౌలిక వసతుల కల్పన, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను పరిష్కరించే విధంగా ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం తలపెట్టిన ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలను భాగస్వాములను చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రజా పాలన ముఖ్యఉద్దేశం



- పరిసరాల పరిశుభ్రత ప్రతీ ఒక్కరి బాధ్యత
- మంచిర్యాల అదనపు కలెక్టర్ చంద్రయ్య

**చెన్నూర్, మార్చి 15 (ప్రభాత సమాచారం)**

ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రజా పాలన ముఖ్య ఉద్దేశం అని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన' కార్యక్రమంలో భాగంగా ఆదివారం అదనపు కలెక్టర్ చంద్రయ్య మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలోని 12, 16 వార్డులలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూనే, పట్టణ పరిశుభ్రతపై కీలక సూచనలు చేశారు. పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత మన ఇల్లు ఎంత శుభ్రంగా ఉంచుకుంటామో, వీధులు, రోడ్లను కూడా అంతే శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. ప్రతిరోజూ మున్సిపాలిటీ వాహనాలు వచ్చినప్పుడు తడి, పొడి చెత్తను వేరువేరుగా అందించాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డుతో పాటు సన్న బియ్యాన్ని అందిస్తోందని, ఒకవేళ లబ్ధిదారులు ఆ బియ్యాన్ని అమ్ముకుంటే వారి రేషన్ కార్డులను రద్దు చేస్తామని ఆయన హెచ్చరించారు. సకాలంలో మున్సిపల్ పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. ప్రజా పాలన ముఖ్య ఉద్దేశం రోడ్ల మరమ్మతులు, డ్రైనేజీ సమస్యల పరిష్కారమేనని, ప్రజలు నిర్భయంగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఇప్పటివరకు పట్టణంలో 8వార్డుల పర్యటన పూర్తయిందని, త్వరలోనే మిగిలిన 10 వార్డులను సందర్శిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెద్దింటి పద్మ శ్రీనివాస్, వైస్ చైర్మన్ వినయ్, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, కౌన్సిలర్లు శంకర్, శివకృష్ణ, నాయకులు సుశీల్ పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్ధే లక్ష్యం

### ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఉట్నూర్, మార్చి 15 (ప్రభాత సమాచారం)**

గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రజాప్రభుత్వం కృషి చేస్తోందని ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ డీసీసీ అధ్యక్షుడు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఆదివారం ఉట్నూర్ పట్టణంలోని మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల భాగంగా పారిశుధ్య కార్మికులకు సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రోగ్రాంకి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని కార్మికులను మేజర్ గ్రామ సర్పంచ్ అనిత శ్రీనివాస్ జాదవ్‌తో కలిసి సన్మానించారు. అనంతరం కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామ అబివృద్ధిలో కార్మికుల పాత్ర కీలకమన్నారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందని, వేతనాల సమస్య ఉంటే ప్రజా ప్రతినిధుల ద్వారా పరిష్కరించుకోవాలన్నారు. ప్రజా ప్రభుత్వం చిన్న, మధ్యతరగతి ఉద్యోగులకు అండగా ఉంటుందన్నారు. మున్సిపాలిటీల తరహా మేజర్ గ్రామ పంచాయతీల అబివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని, అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయిస్తానని, అందరి సహకారంతోనే గ్రామం అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సభ్యులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కొలువుదీరనున్న రాధాకృష్ణులు

**కౌటాల, మార్చి 15 (ప్రభాత సమాచారం)**

కౌటాల మండలం తాటిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గోవర్ హెట్టీ ఆవాసంలో ఈ నెల 22, 23, 24 తేదీలలో శ్రీరాధాకృష్ణ స్వామివారి విగ్రహ ప్రాణప్రతిష్టాపన మహోత్సవం జరగనుంది. కార్యక్రమానికి ఎమ్మెల్సీ దండే విఠల్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సిడాం గణపతి, మాజీ ఎంపీపీలు డుబ్బుల నాన్నయ్య పటేల్, డుబ్బుల వెంకన్న, ఇస్తా సత్యం, ఎంపీటీసీలు ఈ. భాస్కర్, ధనరాజ్, బి. గట్టయ్యతో సహా పలువురు ప్రముఖులకు నిర్వాహకులు ఆహ్వాన పత్రాలు అందజేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## యాపల్‌గూడ 'టీన్ నాలా' ప్రాజెక్టు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

- భారీ వర్షాలకు దెబ్బతిన్న ప్రాజెక్టు
- నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే
- యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయాలి
- సాగు కాలం లోపు మరమ్మతులు పూర్తి చేయాలని అధికారులకు ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆదేశం
- పనుల పురోగతిని సమీక్షించిన పాయల్ శంకర్..



**ఆదిలాబాద్, మార్చి 15 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ రూరల్ మండలంలోని యాపల్‌గూడ గ్రామంలోని టీన్ నాలా ప్రాజెక్ట్ గత ఖరీఫ్ సీజన్‌లో కురిసిన అకాల భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్నంది. ఈ నేపథ్యంలో స్థానిక రైతులకు ఇబ్బంది ఏర్పడగా..వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మరమ్మతులకు అవసరమైన నిధులను మంజూరు చేయించారు. ఈ మేరకు ఆదివారం స్థానిక గ్రామ సర్పంచ్, సంబంధిత శాఖ అధికారులు, స్థానిక నాయకులతో కలిసి యాపల్ గూడ టీన్ నాలా ప్రాజెక్ట్ పనులను ఎమ్మెల్యే శంకర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తద్వారా రాబోయే సాగు కాలంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నీటి సౌకర్యం కల్పించాలని సూచించారు.

## విద్యార్థిని చితకబాదిన ఉపాధ్యాయుడు

**తిర్యాణి, మార్చి 15 (ప్రభాత సమాచారం)**

తిర్యాణి మండలం లింగిగూడ పాఠశాలలో ఓ ఉపాధ్యాయుడు విద్యార్థిని అమానుషంగా కొట్టిన ఘటన వెలుగులోకి వచ్చింది. దూర ప్రాంతం నుంచి వచ్చి విద్యార్థులను వేధిస్తున్నాడని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇటీవల ఓ చిన్నారిని దారుణంగా కొట్టడంతో ఒళ్లంతా దద్దుర్లు వచ్చాయని బాధితుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన సంఘాల ఆధ్వర్యంలో విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన వార్డు సభ్యులు

**రెబ్బెన, మార్చి 15 (ప్రభాత సమాచారం)**

మండలంలోని గోలేటి గ్రామ పంచాయతీకి చెందిన వార్డు సభ్యులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గోలేటి గ్రామ సర్పంచ్ ఆజ్మీర బాబూరావు ఆధ్వర్యంలో వార్డు సభ్యులు జుమ్మిడి అరుణ్, మిడిగొండ లక్ష్మి లింగమూర్తి ఆదివారం ఎమ్మెల్యే కోవలక్ష్మి సమక్షంలో పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎ స్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేసే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్మన్ మెంగ్రే ఆకాష్, వైస్ చైర్మన్ అహ్మద్, బీఆర్ఎస్ రెబ్బెన మండల అధ్యక్షుడు పోటు శ్రీధర్ రెడ్డి, గుండి సర్పంచ్ జబరి రవీందర్, రాజంపేట ఉపసర్పంచ్ మామిడి లక్ష్మి, మాజీ సర్పంచ్ తోట లక్ష్మణ్, నాయకులు నిసార్, ప్రవీణ్ పాల్గొన్నారు.





# కాగితాలకే పరిమితమైన 'డిజిటల్'కల

- తుప్పు పడుతున్న టీ-ఫైబర్ పరికరాలు!
- లక్షల నిధులు వెచ్చించినా లభించని 'లింక్'
- పంచాయతీల్లో అందని అంతర్జాల సేవలు!
- గ్రామాల్లో అటకెక్కిన 'టీ-ఫైబర్'
- అలంకారప్రాయంగా సోలార్ ప్లేట్లు, బ్యాటరీలు!
- పంచాయతీలకు అందని 'సాంకేతిక' ఫలాలు..
- ఏళ్లు గడిచినా అసంపూర్తిగానే డిజిటల్ సేవలు!

"గ్రామ పంచాయతీల పాలనలో పారదర్శకత పెంచేందుకు, ఇంటింటికీ ఇంటర్నెట్ సౌకర్యం కల్పించేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'టీ-ఫైబర్' పథకం జిల్లాలో అభాసుపాలవుతోంది. లక్షల రూపాయల నిధులతో గ్రామాల్లో సోలార్ ప్లేట్లు, బ్యాటరీ వ్యవస్థలను ఏర్పాటు చేసినా, నేటికీ కేబుల్ అనుసంధానం జరగకపోవడంతో సాంకేతిక సేవలు అందని ద్రాక్షలా మారాయి. డిజిటల్ విప్లవం వస్తుందని ఆశించిన ప్రజలకు, అధికారుల నిర్లక్ష్యం నిరాశనే మిగులుస్తోంది."

**ఉట్నూర్, మార్చి 15 (ప్రభాత సమాచారం)**

గ్రామ పంచాయతీలకు డిజిటల్ సేవలు అందించాలని లక్ష్యంతో 2017లో తెలంగాణ ఫైబర్ గ్రేడ్, (టీ.ఫైబర్ పథకాన్ని) గత ప్రభుత్వం ప్రవేశపెట్టింది. పెరుగుతున్న సాంకేతిక అవసరాలకు అనుగుణంగా ఇంటింటికి ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యం పెట్టుకున్నారు. మిషన్ భగీరథ పైప్లైన్‌తో పాటు ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సౌకర్యం కల్పించేందుకు కేబుల్ ను ఏర్పాటు చేశారు. గ్రామ పంచాయతీ భవనాలకు సోలార్ ప్లేట్లు, బ్యాటరీలు, ఇతర సామాగ్రిని ఏర్పాటు చేశారు. లక్షల రూపాయలు వెచ్చించి పథకాన్ని ప్రారంభించిన, నేటి వరకు ఆచరణలోకి రాలేదని పలువురు వాపోతున్నారు. గ్రామాల్లో అమలవుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు, నిధుల ఖర్చు, పంచాయతీ సిబ్బంది జీవితపత్యాలు, ఆదా య, వయ్యాళ్లు, పలు రకాల ధ్రువీకరణ పత్రా ల జారీ వంటి డిజిటల్ రూపంలో తీసుకురావాలన్నదే ఈ పథకం ప్రధాన ఉద్దేశం. పంచా యతీలో డిజిటల్ సేవల విధానాన్ని ఐటీ శాఖకు అనుసంధానిస్తే కలిగే అవకాశాలు ఉన్నాయి. కానీ ఇప్పటి వరకు ఇంటర్నెట్ కేబుల్ లో అనుసంధానమే జరగలేదు. జిల్లాలోని 473 గ్రామ పంచాయతీ భవనాల్లో టీ ఫైబర్ సేవల కోసం సోలార్ ప్లేట్ల ఏర్పాటు ద్వారా విద్యుత్ వసతి కల్పించాలని నిర్ణయించారు. గ్రామ పంచాయతీలలో సోలార్ ప్లేట్లు, గదిలో బ్యాటరీలు ఇతరాత్ర పరికరాలు ను ఏర్పాటు చేశారు. గతంలో కొన్ని గ్రామ పంచాయతీలకు కంప్యూటర్లను అందించి కొన్నాళ్లు ఆపరేటర్లు సైతం నియమించుకున్నారు. ఇంటర్నెట్ సౌకర్యం లేకపోవడంతో ఇవి వృధాగా మారాయి.. ఇంటర్నెట్ అనేది విలాసం కాదు, అవసరం. విద్యార్థులకు ఆన్‌లైన్ విద్య, రైతులకు మార్కెట్ సమాచారం, ప్రజలకు ప్రభుత్వ సేవలు అందాలంటే టీ-ఫైబర్ పని చేయాల్సిందే. రూ.లక్షల సామాగ్రిని గదుల్లో పెట్టి తాళాలు వేయడం వల్ల ఎవరికి లాభమని జనం ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని గ్రామాల్లో సాంకేతిక సేవలు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## సమన్వయంతో పార్టీని ముందుకు తీసుకెళ్లాలి

### ఎమ్మెల్యే కోవ లక్ష్మి

**ఆసిఫాబాద్, మార్చి 15 (ప్రభాత సమాచారం)**

పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ పరస్పర సమన్వయంతో పనిచేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తేనే పార్టీపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని ఆమె పేర్కొన్నారు. గోలేటి గ్రామ పంచాయతీకి చెందిన వార్డు సభ్యులు జమ్మిడి అరుణ్, మిడిగొండ లక్ష్మి- లింగమూర్తి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోవ లక్ష్మి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు పార్టీ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ స్థాయిలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని, ప్రతి కార్యకర్త ప్రజలతో మమేకమై పనిచేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

### జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు

**తాండూర్, మార్చి 15 (ప్రభాత సమాచారం)**

పారిశుద్ధ్య కార్మికులు సమాజానికి అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని మంచిర్యాల జిల్లా పంచాయతీ అధికారి డీ వెంకటేశ్వర్ రావు అన్నారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలను గుర్తిస్తూ ఆదివారం మండలంలోని పలు గ్రామపంచాయతీలలో ఘనంగా సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. బోయపల్లి గ్రామపంచాయతీలో జరిగిన కార్యక్రమంలో డీపీవో మాట్లాడారు. వాతావరణ పరిస్థితులతో సంబంధం లేకుండా పరిశుభ్రత కోసం నిరంతరం కష్టపడి పనిచేసే కార్మికులను సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. గ్రామంలోని అన్ని మురికి నీటి కాలువలు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, డ్రై వేస్ట్ ఎక్కడా కనిపించకుండా కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి



ఇంటి నుంచి చెత్తను సేకరించి సెగ్రిగేషన్ షెడ్‌కు తరలించి కంపోస్ట్ ఎరువు తయారు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు ఆరో గ్య పరీక్షలు నిర్వహించి, పీపీఈ కిట్లు అందజేశారు. ఈ కార్య క్రమంలో ఎంపీవో జి అనిల్ కుమార్, సర్పంచ్ సుందిల్ల శంకరమ్మ, ఉప సర్పంచ్ నల్లల మహేష్, వార్డు సభ్యులు, పం చాయతీ కార్యదర్శి సంధ్య, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరానగర్ జాతర పోస్టర్ల ఆవిష్కరణ

**బెజ్జూర్, మార్చి 15 (ప్రభాత సమాచారం)**



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలోని ఇందిరా నగర్ జాతర ఏప్రిల్ 3న నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు దేవర వినోద్ స్వామి తెలిపారు. ఈ సందర్భంగా బెజ్జూర్ మండల కేంద్రంలోని శ్రీ రంగనాయక స్వామి దేవస్థాన ప్రాంగణంలో బెజ్జూర్ శ్రీ రంగనాయక స్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు తంగేడి పల్లి మహేష్, గ్రామ ప్రజలతో కలిసి ఇందిరానగర్ మహా జాతర పోస్టర్లను ఆవిష్కరించారు. ఏప్రిల్ 3న జరిగే జాతర ఉత్సవాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.



## ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**ఆసిఫాబాద్, మార్చి 15 (ప్రభాత సమాచారం)**

ఉద్యోగులు, ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నాయకులు డిమాండ్ చేసింది. ఆదివారం ఎమ్మెల్యే కోవ లక్ష్మీకి సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయుల వేతన సవరణ కోసం పీఆర్సీ నివేదికను వెంటనే ప్రకటించి అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను ప్రకటించాలని, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు రావాల్సిన అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి ఆరు నెలలకు ఒకసారి డీఏ విడుదల చేస్తున్నప్పటికీ తెలంగాణలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు చాలా కాలంగా ఎదురుచూస్తున్నారని తెలిపారు. పీఆర్సీ కమిటీ నివేదిక సిద్ధంగా ఉన్నప్పటికీ ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలో జాప్యం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో దాదాపు రూ.8వేల కోట్ల బిల్లులు, సీపీఎస్ ఉద్యోగులకు సంబంధించిన రూ.2 వేల కోట్ల వరకు బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. పదవీ విరమణ ప్రయోజనాలు ఆలస్యమవడం వల్ల ఉద్యోగులు, పెన్షనర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశాలను ప్రస్తావించి పరిష్కారం సాధించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని టీపీయూఎస్ నాయకులు ఎమ్మెల్యేను కోరారు. మున్సిపల్ చైర్మన్ మెంగ్రే ఆకాష్,వైస్ చైర్మన్ అహ్మద్, సంఘం జిల్లా అధ్యక్షుడు ఆడే శ్రావణ్ కుమార్, రాష్ట్ర సహాధ్యక్షుడు ప్రభోద్, జిల్లా కార్యవర్గ సభ్యులు వినయ్ కుమార్,అభిలాష్, సాయి కిరణ్, వినయ్, సతీష్, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

## నేటి నుంచి కందుల కొనుగోళ్లు ప్రారంభం

**ఇంద్రవెల్లి, మార్చి 15 (ప్రభాత సమాచారం)**

ఇంద్రవెల్లి మార్కెట్ యార్డులో సోమవారం నుంచి పీఏసీఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ మద్దతు ధరతో కందుల కొనుగోళ్లు ప్రారంభం కానున్నాయి. పీఏసీఎస్ సీఈవో సునీల్ తెలిపారు. రైతులు కంది పంటను 12 శాతం మాయిశ్చర్ వచ్చే వరకు ఆరబెట్టి, చెత్త చెదారం, పుచ్చులులేకుండా నాణ్యమైన సరుకును తీసుకురావాలన్నారు.

## వంట గ్యాస్ కోసం వినియోగదారుల ఇక్కట్లు

**ఖానాపూర్, మార్చి 15 (ప్రభాత సమాచారం)**

పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో దేశవ్యాప్తంగా వంట గ్యాస్ కొరతపై వినియోగదారుల్లో ఆందోళన నెలకొంది. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ కొరత లేదని చెబుతున్నప్పటికీ నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలో వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హెచ్‌పీ గ్యాస్ సిలిండర్లు నిర్మల్ నుంచి వారానికి రెండు సార్లు ఖానాపూర్‌కు తీసుకొచ్చి పంపిణీ చేస్తున్నారు. అయితే సరిపడా సిలిండర్లు రాకపోవడంతో వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి వారం సుమారు 160 సిలిండర్లను మాత్రమే పంపిణీ చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం పట్టణానికి వచ్చిన సిలిండర్ల కోసం వినియోగదారులు క్యూలలో నిలబడి తీసుకున్నారు. ఓటీపీ వచ్చిన వారికి మాత్రమే



సిలిండర్లు అందజేశారు.

**ఓటీపీతో ఇబ్బందులు...**

ఖానాపూర్‌లో ఇండియా గ్యాస్ కార్యాలయం ఉన్నప్పటికీ హెచ్‌పీ గ్యాస్ సిలిండర్లు జిల్లా కేంద్రం నుంచి వస్తున్నాయి. గ్యాస్ బుక్ చేసుకున్న కొందరికి గత రెండు మూడు రోజులుగా ఓటీపీ నంబర్ రావడం లేదని వినియోగదారులు తెలిపారు. ఓటీపీ ఉంటేనే సిలిండర్ ఇస్తామని నిర్వాహకులు చెప్పడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. గతంలో ఓటీపీ లేకపోయినా సిలిండర్లు ఇచ్చేవారని, ఇప్పుడు కొత్త నిబంధనలతో సమస్యలు వస్తున్నాయని వినియోగదారులు ఆరోపించారు.

# అభివృద్ధిలో ఏ మాత్రం తగ్గేదేలేదు



**లక్షెట్టిపేట, మార్చి 15 (ప్రభాత సమాచారం)**

లక్షెట్టిపేట మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంలో ఏమాత్రం వెనక్కి తగ్గేదే లేదని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు అన్నారు. ఆదివారం లక్షెట్టిపేట మున్సిపాలిటీలోని ఇటిక్యాల చెరువు సుంద రీకరణ పనుల ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు ఎంతో నమ్మకంతో ఓటు వేసి గెలిపించారని, మొన్న జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించారని ఆ నమ్మకాన్ని వమ్ము చేయ కుండా అభివృద్ధి చేస్తానన్నారు. ఇటిక్యాల చెరువు సుంద రీకరణకు రూ. 3.14కోట్లు మంజూరయ్యాయని ఒక్క పైసా వృధా కాకుండా ఈవ ర్షాకాలం కాకుండా మళ్లీ వచ్చే వర్షా కాలానికి పూర్తి చేస్తామన్నారు. పట్టణంలో చేపట్టనున్న రోడ్డు విస్తరణ పనులు కూడా వేగంగా చేస్తామన్నారు. చెప్పిన మా ట ప్రకారం ఇటిక్యాల రోడ్డు 40ఫీట్లు, ఊత్కూర్ నుంచి పాత బస్టాండ్ వరకు 80ఫీట్లు, గోదావరి రోడ్డు 60ఫీట్లు అంగడిబజార్ నుంచిఇటిక్యాల చెరువు వరకు 30ఫీట్ల రోడ్డు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రోడ్డు విస్తరణలో కొంత మందికి ఇష్టం లేకున్నా పనులు మాత్రం ఆగవని చేపట్టే ప నులు రానున్న మూడు తరాల వాళ్లు మెచ్చే విధంగా ఉంటా యన్నారు. ఇది ఒక్కటే కాకుండా మహాలక్ష్మివాడ నుంచి బో యవాడ మీదుగా గోదావరి రోడ్డు కూడా రానున్న రోజుల్లో అభివృద్ధి చేస్తానన్నారు. ఇటిక్యాల చెరువు విషయంలో ట్యాంక్‌బండ్‌ను మరిపించే విధంగా చేసి చూపిస్తానన్నారు. రానున్న రోజుల్లో మండలంలోని వివిధ గ్రామాల్లో కూడా రోడ్డు, డ్రైన్ పనులు మొదలు పెడతామని అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తారన్నారు. అనంతరం ఇటిక్యాల చెరువు సుందరీ కరణ పనుల కోసం వేద పండితుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించి టెంకాయ కొట్టి శిలాఫలకం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దొంత అంజలి నర్సయ్య, వైస్ చైర్మన్ రాజేశ్వరి వెంకటస్వా మిగౌ డ్, మన్సిపల్ కమిషనర్ విజయ్‌కుమార్, తహసీల్దార్ దిలీప్‌కుమార్, ఈఈ గంగాదర్, డీఈ మధూకర్, ఏఈ రత్నవీణ, కౌన్సిలర్లు చిన్నయ్య, సువర్ణ, రాజు, పద్మ, చంద్రమౌళి, పర్వీన్‌సుల్తానా, బిరుదు ల సత్యనారాయణ, గోపె సుజాత రమేష్‌తోపాటు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షు డు ఆరీఫ్, మండల అధ్యక్షుడు రమేష్, మున్సిపల్ మాజీ ఫ్లోర్‌లీడర్ నాగభూషణం నాయకులు షాహెద్, కందుల మోహన్, ముత్తె సుధాకర్, అశోక్ పాల్గొన్నారు.



## లేబర్ కోడ్‌ల రద్దుకు
# ఐఎఫ్‌టీయూ నిరసన పిలుపు

**ఆసిఫాబాద్, మార్చి 15 (ప్రభాత సమాచారం)**

కొమరంభీం జిల్లా, ఆసిఫాబాద్ పట్టణంలోని జనకాపూ ర్‌లో భారత కార్మిక సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పోస్టర్లను విడుదల చేశారు. ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సహాయ కార్యద ర్శి ఎండి చాంద్ పాషా మాట్లాడుతూ, మార్చి 16న కలెక్టరేట్ల ముట్టడి, మార్చి 23న హైదరాబాద్‌లోని రీజినల్ లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 20 వరకు టీజీ పాలిసెట్ గడువు

**ఆదిలాబాద్, మార్చి 15 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాలిటెక్నిక్ కాలేజీల్లో 2026-27 విద్యా సంవత్సరానికి డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు టీజీ పాలిసెట్ 2026 నోటిఫికేషన్ విడుదలైంది. ఏప్రిల్ 20వరకు ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా దరఖాస్తు చేసుకోవచ్చు. మే 13న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు. పదో తరగతి ఉత్తీర్ణులైన లేదా పరీక్ష రాస్తున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. జనరల్ అభ్యర్థులు రూ.500, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.250 ఫీజు చెల్లించాలి. ఆలస్య రుసుముతో ఏప్రిల్ 21, 22 వరకు దరఖాస్తు గడువు పొడిగించబడింది.

# అంగన్వాడీల్లోనూ ఒంటిపూట బడులు

## రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం



**ఆదిలాబాద్, మార్చి 15 (ప్రభాత సమాచారం)**

సాధారణ పాఠశాలల తరహాలోనే అంగన్వాడీ కేంద్రాల్లో కూడా ఒంటిపూట బడి అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఎండల తీవ్రత దృష్ట్యా అంగన్వాడీ కేంద్రాల సమయాలను కూడా మారుస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ నిర్ణయంతో వేలాది మంది చిన్నారులకు ఎండ వేడిమి నుంచి ఉపశమనం లభిం చనుంది. చిన్నారుల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అంగన్వాడీలకు ఒంటిపూట బడులను ఏప్రిల్ 23వ తేదీ వరకు నిర్వహిస్తారు. ఆ తర్వాత నెల రోజు ల పాటు వేసవి సెలవులపై కూడా త్వరలో నిర్ణయం తీసుకో నున్నారు. అంగన్వాడీ చరిత్రలోనే గత ఏడాది నుంచి ఒంటి పూట బడులు, వేసవి సెలవులు ఇస్తున్నారు. ఈ ఏడాది కూడా అదే విధానాన్ని కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించుకుం ది. సమయాలు మారినప్పటికీ, లబ్ధిదారులకు అందాల్సిన పోషకాహారం విషయంలో మాత్రం ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా ఏర్పాట్లు చేసింది. టేక్ హోం రేషన్ ద్వారా లబ్ధిదారులకు పౌష్టికాహార పంపిణీ కొనసాగనుంది.



## హీరాసుక జయంతి
# వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**ఆదిలాబాద్, మార్చి 15 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్‌లోని రాంలీలా మైదానంలో ఆదివారం జరి గిన హీరాసుక జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పాయల్ శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన హీరాసుక విగ్రహానికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు. ప్రధాన్ సమాజ అభివృద్ధి, సంస్కృతి పరిరక్షణకు హీరాసుక చేసిన సేవలు చిరస్మరణీ యమని, ఆధ్యాత్మిక విలువలను పెంపొందించడమే కాకుండా సమాజ ఐక్యత కోసం ఆయన నిరంతరం కృషి చేశారని ఎమ్మెల్యే కొనియాడారు.



**ఆసిఫాబాద్, మార్చి 15 (ప్రభాత సమాచారం)**

## పారిశుద్ధ్య కార్మికుల
# సేవలు వెలకట్టలేనివి

## ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకాష్

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆదివా రం జిల్లా కేంద్రంలోని మైనారిటీ ఫంక్షన్ హాల్లో పారిశుద్ధ్య కార్మికుల కోసం ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ ఆకాష్, వైస్ చైర్మన్ ఎండి అహ్మద్, డి.ఎం.అండ్.హెచ్.ఓ సీతారాం, కౌన్సిలర్ వెం కటేశ్వర్లు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సి పల్ చైర్మన్ ఆకాష్, వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్ మాట్లాడుతూ.. పట్టణాన్ని శుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర వెలకట్టలేనిదని కొనియాడారు. ఎండ, వాన అని చూడకుండా కష్టపడే కార్మికుల ఆరోగ్యం తమకు ముఖ్యమని, అందుకే ప్రభు త్వం ఈ ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేసిందని ఆయన పేర్కొన్నారు. ఈ శిబిరంలో వైద్య బృందం కార్మికులకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి తగిన సలహాలు అందించారు. అనంతరం కార్మికులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్ రామయ్య, బీఆర్ఎస్ నాయకుడు సాయిశ్రావణ్, కార్మికులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి మానవత్వాన్ని
# చాటుకున్న ఆర్ఎస్సై



**నిర్మల్, మార్చి 15 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చిక ిత్స పొందుతున్న శ్రీజ రెడ్డి అనే మహిళకు ఆపరేషన్ కో సం ఏ నెగటివ్ రక్తం అవసరమైంది. అరుదైన ఈ రక్త గ్రూపు బ్లడ్ బ్యాంకులో అందుబాటులో లేకపోవడంతో, కుటుంబ సభ్యులు సోషల్ మీడియాలో సహాయం కోరా రు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా కేంద్రంలోని ఏఆ ర్ పోలీస్ హెడ్ క్వాటర్స్ లో ఆర్ఎస్సై రాజశేఖర్ వెంట నే స్పందించి, బ్లడ్ బ్యాంకుకు వెళ్లి రక్తదానం చేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. బాధిత కుటుంబసభ్యులు ఆర్ఎస్సై రాజశేఖర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# మార్గదర్శకుడు సంత్ శ్రీ సేవాలాల్

**బెల్లంపల్లి, మార్చి 15 (ప్రభాత సమాచారం)**

బంజారాల ఆధ్యాత్మిక మార్గదర్శకుడు సంత్ శ్రీ సేవా లాల్ మహారాజ్ అని బెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్ స్వాతి రమేష్ అన్నారు. ఆదివారం బెల్లంపల్లి పట్టణం లోని ఐటీడీఏ ఎల్లమ్మ తోట వద్ద బంజారాల ఆరాధ్య గురువు శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు మల్లేష్ నాయక్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు బాలాజీ, సర్పంచ్‌లు సాయికిరణ్ పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ యోగా, వ్యాయామం అలవర్చుకోవాలి

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్
- ముగిసిన రెవెన్యూ క్రికెట్ టోర్నీ
- ఆదిలాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజేతలకు బహుమతులు ప్రదానం



**మంచిర్యాల, మార్చి 15 (ప్రభాత సమాచారం)**

వ్యాయామం, శారీరక శ్రమ ప్రతి ఒక్కరికి దైనందిన జీవితం లో భాగం కావాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం మంచిర్యాల పట్టణంలోని శ్రీ ఉషోదయ పాఠశాల మైదానంలో ఆదిలాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెవెన్యూ ఉద్యోగులకు ఏర్పాటు చేసిన క్రీడా పోటీలలో భాగంగా నిర్వహించిన ఫైనల్ పోటీలలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ లతో కలిసి హాజర య్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవె న్యూ ఉద్యోగులకు పని ఒత్తిడి అధికంగా ఉంటుందని, ఒక్కొ క్కసారి నిర్ణీత పని వేళలను మించి పని చేయవలసి ఉం టుందని తెలిపారు. ఈ తరుణంలో రెవెన్యూ ఉద్యోగులకు



క్రీడా పోటీలు నిర్వహించడంతో పని ఒత్తిడి నుంచి ఉపశ మనం లభిస్తుందని తెలిపారు. వ్యాయామం, యోగ, క్రీడ లు ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో భాగం కావాలని తెలి పారు. కార్యాలయాలలో పని ఒత్తిడి దృష్ట్యా శారీరక శ్రమ లేకుండా పని చేయడంతో 40 సంవత్సరాల వయసుకే దీర్ఘ కాలిక వ్యాధుల బారిన పడి ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని, ఉద్యోగులకు శారీరక శ్రమ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్









- ముస్లిం సోదరులకు 'రంజాన్ తోఫా'
- ఇఫ్తార్ విందు.. త్వరలోనే రంజాన్ కిట్ల పంపిణీ
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్
- మంచిర్యాలలో వెల్లివిరిసిన సోదరభావం
- ఇఫ్తార్ విందులో కలెక్టర్, ఎమ్మెల్యే

**మంచిర్యాల, మార్చి 15 (ప్రభాత సమాచారం)**

రంజాన్ పండుగను పురస్కరించుకొని ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుతో పాటు తోఫా అందిస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, ట్రైని డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా పౌర సంబంధాల అధికారి కృష్ణమూర్తి, మండల తహసిల్దార్ రఫతుల్లా, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుతో పాటు తోఫా అందిస్తుందని తెలిపారు. నియోజకవర్గానికి 3లక్షల రూపాయలు అందించడం జరిగిందని, త్వరలో తోఫా కిట్లను అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలందరూ మత సామరస్యంతో సమాజాభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ పద్ధతిలో 'ఇండ్ల గణన'




- పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశం
- 2026 జనగణనలో సరికొత్త అధ్యాయం
- ఈసారి స్మార్ట్‌ఫోన్ ద్వారానే వివరాల సేకరణ!
- జాబితా తయారీలో పొరపాట్లకు తావివ్వొద్దు
- గణన ప్రక్రియపై అధికారులకు శిక్షణ
- ఏప్రిల్ నుంచి క్షేత్రస్థాయిలోకి ఎన్యుమరేటర్లు!
- కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ హరిత

> "దేశవ్యాప్తంగా నిర్వహించనున్న 2026 జనగణన ప్రక్రియలో భాగంగా జిల్లాలో ఇండ్ల గణనను అత్యంత పకడ్బందీగా చేపట్టాలని ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె.హరిత అధికారులను ఆదేశించారు. ఆదివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఈసారి గణన ప్రక్రియ పూర్తిగా డిజిటల్ పద్ధతిలో, స్మార్ట్‌ఫోన్ల ద్వారా జరుగుతుందని తెలిపారు. ఈ ప్రక్రియలో ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లు ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు."

**ఆసిఫాబాద్, మార్చి 15 (ప్రభాత సమాచారం)**

జనాభా లెక్కల ప్రక్రియలో భాగంగా ఇండ్ల గణన పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీవో లోకేశ్వర్ రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణలతో కలిసితో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే జన గణన, ఇండ్ల గణన కార్యక్రమంలో భాగంగా 2026 సంవత్సరంలో మొదటి విడతలో ఇండ్ల గణన కార్యక్రమాన్ని పూర్తి డిజిటలైజేషన్ పద్ధతిలో స్మార్ట్ ఫోన్ ద్వారా చేపట్టడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి సమాచారాన్ని సేకరించి వివరాలు నమోదు చేసి ఇండ్ల జాబితా రూపొందిస్తారని తెలిపారు. ఈ ప్రక్రియలో ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు, చార్జింగ్ అధికారులు నిర్వహిస్తారని, చార్జ్ అధికారులుగా తహసిల్దార్లు, అదనపు చార్జ్ అధికారులుగా మండల పరిషత్ అభివృద్ధి అధికారులు వ్యవహరిస్తారని తెలిపారు. సెన్సెస్ ఇండెక్స్ పుస్తకాన్ని పూర్తిగా చదివి అవగాహన పెంపొందించుకోవాలని, మాస్టర్ ట్రైనర్లు వివరించే ప్రతి అంశంపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఇండ్ల గణన కార్యక్రమాన్ని నిర్వహించి కార్యచరణ ప్రకారం జాబితా రూపొందించాలని తెలిపారు. 15, 16, 17 రోజులలో నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి అంశాన్ని నేర్చుకుంటూ ఏమైనా అనుమానాలు ఉన్నట్లయితే వెంటనే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గణాంక అధికారి గురువయ్య, జిల్లా సెన్సెస్ అధికారులు వినయ్, గంగయ్య, తహసిల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.



## యువజన కార్మిక స్వర్ణకారుల సంఘం కమిటీ ఎన్నిక

**ఆదిలాబాద్, మార్చి 15 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్‌లో ఆదివారం నూతన యువజన కార్మిక స్వర్ణకారుల సంఘం ఏర్పాటు చేయబడింది. స్వర్ణకారుల సమస్యల పరిష్కారం లక్ష్యంగా ఈ సంఘం ఏర్పడింది. ఉదారి శ్రీనివాస్ అధ్యక్షుడిగా, సజ్జనపు విజయ్ ప్రధాన కార్యదర్శిగా, ఎల్చల రవిశాస్త్రితో పాటు పలువురిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘం లోగోను ఆవిష్కరించారు. అందరూ కలిసిమెలిసి సంఘం అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు.

## సోడా వ్యాపారిపై దాడి ఇద్దరు నిందితుల అరెస్ట్



**ఆదిలాబాద్, మార్చి 15 (ప్రభాత సమాచారం)**

తిరుపెల్లిలో సోడా బండి నడుపుతున్న చిత్తల్‌వార్ దీపక్‌పై దాడి చేసి, గల్లా పెట్టెలోని రూ.1200 నగదును దొంగిలించిన ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. స్థానిక తిరుపెల్లిలో ఈ ఘటన చోటుచేసుకుంది. దండేవర్ అనికేష్ (27), పిలివర్ రాజేష్ (25) అనే నిందితులను పోలీసులు పట్టుకుని, వారిని రిమాండ్‌కు తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## వైభవంగా విగ్రహాల ప్రతిష్ఠ

**కుభీర్, మార్చి 15 (ప్రభాత సమాచారం)**

మండలంలోని చాతలో ముత్యాలమ్మ సౌనలో శివలింగం నూతన విగ్రహాల ప్రతిష్టాపన కా ర్యక్రమాలు వేద పండితుల మంత్రం చరణలతో వైభ వంగా నిర్వహించారు. ముత్యాలమ్మ ప్రతిష్టాపన పోతరాజుల విన్యాసాలు శివసత్తుల పూనకాలతో డప్పు చప్పుళ్లు బ్యాండ్ వాయిద్యాలు మంగళ హారతులతో శోభాయాత్ర నిర్వహించి ప్రతిష్టాపన కొనసాగించారు.



## లబ్ధిదారుల గృహ ప్రవేశం

**దండేపల్లి, మార్చి 15 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించిన నూతన గృహాన్ని ఆదివారం మంచిర్యాల జిల్లా, దండేపల్లి మండలం రెబ్బన్ పల్లి గ్రామంలో సర్పంచ్ కందుల కళ్యాణి అశోక్, ఉపసర్పంచ్ ఊరటి వినోద్ ప్రారంభించారు. సొంత స్థలం ఉండి ఇల్లు లేని పేదలకు, ఇల్లు కట్టుకునేందుకు రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్‌రావుకు గ్రామ ప్రజలందరు ఋణపడి ఉంటారని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొట్టే సత్తయ్య, నాయకులు చుంచు మల్లేష్, ఒడ్డే ప్రభాకర్ పాల్గొన్నారు.

# అట్టహాసంగా పుస్తకావిష్కరణ



**నిర్మల్, మార్చి 15 (ప్రభాత సమాచారం)**

ప్రముఖ కవి అంబటి నారాయణ రచించిన 18వ 'పుస్తకము పుడమిని ముద్దాడిన పొద్దు' పుస్తకావిష్కరణ ఆదివారం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సాంస్కృతిక హాల్లో డా కావేరి ఫౌండేష న్, నిర్మలభారతి సాహిత్య సాంస్కృతిక కళా సామాజిక సేవా క్షేత్రం ఆధ్వర్యంలో ఈ సభ జరిగింది ముఖ్య అతిథులుగా- ప్రముఖ కవి గుడిపాటి పుస్తకాన్ని ఆవిష్కరించారు. జనజ్వాల, మరికంటి, ఒద్దిరాజు ప్రవీణ్ కుమార్ ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు. తెరవే ప్రధాన కార్యదర్శి డా బి.వెంకట్ వ్యా ఖ్యానం చేశారు. అప్పాలచక్రధారి, తెరవే జిల్లా అధ్యక్షులు నేరెళ్ళ హన్మంతు, కవి యాత్ర చైర్మన్ నివేదిత, యం.సి .లింగన్న, డా దామెర రాములు, పత్తి శివప్రసాద్, పోలీస్ భీమేశ్, బొందిడి పురుషోత్తమరావు పాల్గొన్నారు.



# ఆదివాసీ సంస్కృతి దేశానికే గర్వకారణం





"ఆదివాసీల ఆరాధ్య దైవం, గోండీ ధర్మగురువు హీరాసుక్కా బాబా జయంతి ఉత్సవాలు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు దేశానికే గర్వకారణమని కొనియాడారు. హీరాసుక్కా బాబా చిత్రపటానికి పూజలు నిర్వహించిన అనంతరం, ఆదివాసీ యువత విద్యపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన పిలుపునిచ్చారు."

- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- ఘనంగా హీరాసుక్కా బాబా జయంతి
- ఆదివాసీ నృత్యాలతో కలెక్టర్ సందడి!
- ప్రకృతి ఆరాధనే ఆదివాసీల జీవన విధానం
- భక్తిశ్రద్ధలతో ధర్మగురువు జయంతి ఉత్సవాలు
- హీరాసుక్కా బాబా బాటలో నడవాలి
- ఆదివాసీ వేడుకల్లో కలెక్టర్ పిలుపు

**ఆదిలాబాద్, మార్చి 15 (ప్రభాత సమాచారం)**

ఆదివాసీల ఆరాధ్య దైవం, గోండీ ధర్మగురువు హీరాసుక్కా బాబా జయంతి సందర్భంగా ఆదివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని బస్ స్టాండ్ సమీపంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా హీరాసుక్కా చిత్రపటానికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు దేశానికే గర్వకారణమని కొనియాడారు. హీరాసుక్కా జయంతి సందర్భంగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ఆనందదాయకమని పేర్కొంటూ, ఉత్సవాల నిర్వహణకు ప్రభుత్వం రూ.4 లక్షల ఆర్థిక సాయం అందజేసిందన్నారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా ఆదివాసీల 'పేన్', 'వేన్' (పూర్వీకుల ఆరాధన) విశిష్టతను తెలుసుకునే అవకాశం లభించిందన్నారు. ప్రకృతిని దైవంగా భావించే ఆదివాసీల జీవన విధానం ఎంతో గొప్పదని చెప్పారు. జల్, జంగల్, జమీన్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఆదివాసీ యువత విద్యపై దృష్టి సారించాలని సూచిస్తూ, ప్రస్తుతం ఆదివాసీ విద్యార్థులు ఎంబీబీఎస్, ఐఐటీ వంటి ప్రతిష్టాత్మక సంస్థల్లో సీట్లు సాధించడం శుభపరిణామమన్నారు. రిటైర్డ్ డీఎస్పీలు, ఎంఆర్ఓలను స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఆదివాసి సాంప్రదాయా నృత్యరీతిలో కలెక్టర్ రాజర్షిషా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ప్రెసిడెంట్ దుర్వా నగేశ్, సిడాం రాంకిషన్, ఆదివాసీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మార్నింగ్ వాక్‌తో పట్టణ ప్రజలతో మమేకం



- పట్టణ ప్రజల సమస్యలు తెలుసుకునేందుకే..
- నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి

**నిర్మల్, మార్చి 15 (ప్రభాత సమాచారం)**

మార్నింగ్ వాక్ దీర్ఘకాలిక వాదులనుంచి రక్షణ కల్పించడమే కాకుండా ప్రజలకు మమేకం అవుతామని మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి అన్నారు. నిర్మల్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాకింగ్ అండ్ లాఫింగ్ అసోసియేషన్ ఆహ్వానం మేరకు వారితో కలిసి మార్నింగ్ వాక్‌లో పాల్గొన్నారు. వైస్ చైర్మన్‌గా ఎన్నికై మొదటిసారి రావడంతో గణేష్ చక్రవర్తిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ నాలం శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ భీమ సురేందర్, వైస్ ప్రెసిడెంట్ సనుగుల దేవిదాస్, జాయింట్ సెక్రటరీ అనగందుల రాజు, క్యాషియర్ శంకర్ గౌడ్, ఫౌండర్ ప్రెసిడెంట్ పి. దేవేందర్ రెడ్డి ఈ.సి మెంబెర్స్, మునిందర్ రెడ్డి, పోడెల్లి బాపు, కిష్ట రెడ్డి, వెంకటస్వామి పాల్గొన్నారు.



## స్మారక క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్సీ

**కౌటాల, మార్చి 15 (ప్రభాత సమాచారం)**

కౌటాల మండలం గురుడుపేట గ్రామంలో మాజీ సర్పంచులు కీ.శే. రాగిసిడం గంగయ్య, కీ.శే. నికాడె మల్లుమేరా స్మారకార్థం నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాభివృద్ధికి వారు చేసిన సేవలను స్మరించారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంచడమే కాకుండా స్నేహభావాన్ని కూడా పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌటాల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నికోడే గంగారం, గురుడుపేట సర్పంచ్ రాగిసిడం బీంరావు, కాంగ్రెస్ నాయకులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు, యువకులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**దిలావర్‌పూర్, మార్చి 15 (ప్రభాత సమాచారం)**

దిలావర్పూర్ మండలంలోని సిర్గాపూర్ గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఈరోజు వైద్య ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా నిర్మల్ జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, దిలావర్పూర్ మండల పంచాయతీ అధికారి గోవర్ధన్ లు పాల్గొన్నారు. గ్రామంలోని ప్రజలకు వివిధ రకాల వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. గ్రామంలోని పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు చేసి మందులు, సబ్బులు, చేతి బ్లౌజులు, బూట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చైతన్య శంకర్ రెడ్డి, దిలావర్పూర్ సర్పంచ్ అక్షరా అనిల్, పంచాయతీ కార్యదర్శులు నగేష్, మండల వైద్యాధికారులు ఏఎన్ఎం లు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎన్ఆర్ఈజీఎస్ రోడ్డు పనులు ప్రారంభం

**బెల్లంపల్లి, మార్చి 15 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి మండలంలోని బుచ్చయ్యపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఆదివారం ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచ్ పనులకు శంకుస్థాపన చేశారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద చేపడుతున్న పనులను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## హోంగార్డుకు గాయాలు

**ఆసిఫాబాద్, మార్చి 15 (ప్రభాత సమాచారం)**

ఆదివారం రాత్రి ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని బజార్ వాడీలో నివాసముంటున్న హోంగార్డు ప్రకాష్ జాదవ్ రెండో అంతస్తు భవనంపై నుంచి కింద పడి తీవ్రంగా గాయపడ్డారు. అదే సమయంలో అటుగా వెళ్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ అహ్మద్ గమనించి, గాయపడిన హోంగార్డును వాహనంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించి, బాధితుడి భార్యను పరామర్శించారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఉప్రే అశోక్ కన్నుమూత

**వాంకిడి, మార్చి 15 (ప్రభాత సమాచారం)**

కొమరంభీం జిల్లా ఆసిఫాబాద్, సిర్పూర్ వాంకిడి మండలం దొడ్డిగూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉప్రే అశోక్ అనారోగ్యంతో మృతిచెందారు. ఆదివారం ఆయన కుటుంబ సభ్యులను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ పరామర్శించి సంతాపం తెలిపారు. గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి అశోక్ చేసిన సేవలు గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుర్నులే నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## యువత క్రీడల్లో రాణించాలి

**మంచిర్యాల, మార్చి 15 (ప్రభాత సమాచారం)**

యువత చదువుతోపాటు క్రీడల్లో రాణిం చాలని బెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్ దావ, స్వాతి రమేష్ అన్నారు. మంచిర్యాల జిల్లా తాండూరు మండలం బోయపల్లి గ్రామంలో ఆదివారం స్వర్గీయులు మాసాడి రామయ్య జ్ఞాపకార్థం మనవడు మాసాడి. సాయిచరణ్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి బెల్లంపల్లి టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నతరీ స్వామితో కలిసి క్రికెట్ టోర్నీ ప్రారంభించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన టీముకు మొదటి బహుమతి రూ. 40 వేలు, రెండవ బహుమతి రూ.20 వేలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ సుందిళ్ల, శంకరమ్మ భూమయ్య, ఉప సర్పంచ్ నల్లుల.మహేష్, పాల్గొన్నారు.

## స్విమ్మింగ్ పూల్ పునఃప్రారంభం

**మందమర్రి, మార్చి 15 (ప్రభాత సమాచారం)**

మందమర్రి ఏరియా లోని స్థానిక సిఈఆర్ క్లబ్‌లోని స్విమ్మింగ్ పూల్‌ను పున ప్రారంభించిన ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ఈ సందర్భంగా ఏరియా జీఎం మాట్లాడుతూ, స్విమ్మింగ్ శిక్షణకు వచ్చువారు స్విమ్మింగ్ పూల్ నియమ, నిబంధనలు పాటిస్తూ స్విమ్మింగ్ కోచ్ యొక్క పర్యవేక్షణలో శిక్షణ తీసుకోవాలని పిల్లల ఆరోగ్య, వ్యాయామానికి ఎంతోగానో ఉపయోగపడుతుందని జీఎం అన్నారు. కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం ప్రసాద్, మందమర్రి బ్రాంచ్ ఏఐటీయూసీ జాయింట్ సెక్రటరీ కంది శ్రీనివాస్, డివైపిఎం ఆసిఫ్, సివిల్ ఎస్ ఈ శ్రీధర్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కార్తీక్, ఎస్. ఈ ఎలక్ట్రికల్ నరేష్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రవి, సీనియర్ అధి కారులు, గుర్తింపు సంఘం నాయకులు పాల్గొన్నారు.

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

**ఒకవైపు దేశం 5-జీ వేగంతో దూసుకుపోతుంటే, మరోవైపు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మారుమూల గిరిజన గూడలు నేటికీ కనీస కమ్యూనికేషన్ సౌకర్యాలకు నోచుకోవడం లేదు. ఫోన్ మాట్లాడాలన్నా, ఉపాధి హామీ ఫోటో అప్‌లోడ్ చేయాలన్నా ప్రాణాలకు తెగించి చెట్లు, గుట్టలు ఎక్కాల్సిందే. కేంద్రం ప్రతిష్టాత్మకంగా తెచ్చిన పీఎం జన్మన్ పథకం కాగితాలకే పరిమితం కావడంతో ఏజెన్సీ ప్రాంతాల్లో 'హలో' అన్న పిలుపు గాలిలోనే కలిసిపోతోంది.** ఇంద్రవెల్లి మండలంలోని సమాకా గ్రామ పంచాయతీ పరిధిలోని పాటగూడ, రాముగూడ, మరోతిగూడతో పాటు పలు గూడలకు ఈ సౌకర్యం లేకపోవడంతో గూడ లకు రెండు కిలోమీటర్ల దూరంలోని గుట్టపైకి, లేదా చెట్లను ఎక్కి 108 అంబులెన్స్‌తో పాటు బయట వారికి ఫోన్ ద్వారా సమాచారాన్ని పంపిస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పోస్ట్ ఆఫీస్ అకౌంట్లు తీసేందుకు, ఇంటి బిల్లులు అందించేందుకు లబ్ధిదారులతో పాటగూడ గుట్టను ఎక్కి తీసుకోవలసిన పరిస్థితి ఉంది.



# హలో.. హలో.. వినిపిస్తుందా..?

# కొండెక్కితేనే సిగ్నల్..!

- గిరిజన గూడల్లో 'సిగ్నల్' కష్టాలు
- పీఎం జన్మన్ పథకం ఊసేది?
- డిజిటల్ యుగంలోనూ 'దూర'సంచారం
- గిరిజన గ్రామాల్లో అందని అంతర్జాలం!
- గిరిజన గ్రామాల్లో టవర్లు లేవు.. సిగ్నళ్లు రావు
- ఉపాధి కూలీలకు తప్పని 'నెట్' తిప్పలు!
- అందని ద్రాక్షలా పీఎం జన్మన్ యోజన
- రెండేళ్లు గడిచినా ప్రారంభంకాని టవర్ల ఏర్పాటు
- ఐటీడీఏ నివేదికలు ఇచ్చినా కదలని వైనం.
- ప్రాణం మీదికి వస్తే పరుగులు తీయాల్సిందే
- 108 అంబులెన్స్‌కు ఫోన్ చేయాలన్నా రెండు కిలోమీటర్ల నడక
- అనునిత్యం ఉపాధి హామీ కూలీలకు ఫొటో కష్టాలు
- ఆన్‌లైన్‌లో అటెండెన్స్ పడక 'ఉపాధి' వేతనాలకు దూరం
- సిగ్నల్ కోసం చెట్టెక్కుతున్న ఫీల్డ్ అసిస్టెంట్లు.
- నిర్మాణం పూర్తయినా 'నిశ్శబ్దమే'
- కొన్ని చోట్ల టవర్లు ఉన్నా రాని సిగ్నల్
- అధికారుల పర్యవేక్షణ లోపంతో అవస్థలు




మారుమూల ప్రాంతాలకు సమాచారం, ఇంటర్నెట్ సౌకర్యాలను కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం పీఎం జెన్‌మన్ యోజన పథకం తీసుకోచ్చింది. ఈ పథకం కింద ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని పీవీటీజీ గ్రామాలను గుర్తించి సెల్ టవర్లు మంజూరు చేసింది. ఏజెన్సీ ప్రాంతం ఏర్పడినప్పటి నుండి సమాచార, ఇంటర్నెట్ సౌకర్యాలకు దూరంగా ఉన్న ఆదిమ గిరిజన తెగల గ్రామాల్లో ప్రజలు ఎంతో సంతోషపడ్డారు. కానీ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన పీఎం జన్మన్ యోజన పథకం రెండేళ్లు పూర్తయిన నేటికీ పీ.వీ.టీ.జీ గూడలకు సెల్ ఫోన్, ఇంటర్నెట్ సౌకర్యం కలగలేదు. దీంతో ఆదిమ గిరిజనులు బయట ప్రపంచంలోని బంధువులకు, అధికారులకు, వైద్య సౌకర్యం కోసం 108 అంబులెన్స్‌కు సమాచార అందించాలంటే సెల్ ఫోన్‌కి సిగ్నల్ వచ్చే చోటుకు పరుగులు తీయవలసి వస్తుంది. ఉట్నూర్ ఐటీడీఏ పరిధిలోని అదిలాబాద్, కొమరం భీమ్ జిల్లాలోని మారుమూల గిరిజన గ్రామాలతో పాటు నిర్మల్ జిల్లా పెంబి మండలంలోని గుమ్మెల, ఎల్లాపూర్, దొందరి తదితర కొలం గిరిజన గూడాలకు సమాచార సౌకర్యం, ఇంటర్నెట్ సౌకర్యం నేటికీ లేదు.. ఆదిలాబాద్ జిల్లాలోని ఇంద్రవెల్లి, అదిలాబాద్ రూరల్ మండలం, ఉట్నూర్, గాదిగూడ మండలాల పరిధిలోని మారుమూల గ్రామాలకు నేటికీ సమాచార.. ఇంటర్నెట్ సౌకర్యం కల్పించలేదు.

**గుట్టలు, చెట్లు ఎక్కాల్సిందే...**

ఇంద్రవెల్లి మండలంలోని సమాకా గ్రామ పంచాయతీ పరిధిలోని పాటగూడ, రాముగూడ, మరోతిగూడతో పాటు పలు గూడలకు ఈ సౌకర్యం లేకపోవడంతో గూడ లకు రెండు కిలోమీటర్ల దూరంలోని గుట్టపైకి, లేదా చెట్లను ఎక్కి 108 అంబులెన్స్‌తో పాటు బయట వారికి ఫోన్ ద్వారా సమాచారాన్ని పంపిస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పోస్ట్ ఆఫీస్ అకౌంట్లు తీసేందుకు, ఇంటి బిల్లులు అందించేందుకు లబ్ధిదారులతో పాటగూడ గుట్టను ఎక్కి తీసుకోవలసిన పరిస్థితి ఉంది. ఈ గూడెంతో పాటు ఆదిలాబాద్ రూరల్ మండలంలోని ఖండాల పంచాయతీ పరిధిలోని గ్రామాలతో పాటు అత్తిగుట్ట, అల్లికోరి, ఖానాపూర్, చిద్దరి తదితర పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో ఈ పరిస్థితి నెలకొంది.. నార్నూర్, గాదిగూడ, ఉట్నూర్, సిరికొండ, బజారత్నూర్ తదితర మండలాల పరిధిలోని మారుమూల గ్రామాల్లో ఈ పరిస్థితి నెలకొంది. ఆదిలాబాద్ జిల్లాలోని వివిధ మండలాల్లోని 45 ఆదిమా తీగల గిరిజన గూడలను గుర్తించి ఐటీడీఏ అధికారులు సెల్ టవర్లు నిర్మించాలని బిఎస్ఎన్ఎల్ అధికారులకు నివేదికలు పంపి రెండేళ్లయిన నేటికీ టవర్ల ఏర్పాటు కనిపించడం లేదు. ఆదిలాబాద్ రూరల్ మండలంలోని ఖానాపూర్, చిద్దరి, ఇంద్రవెల్లి మండలంలోని బుర్సన్ పటార్ గ్రామాల్లో సెల్ టవర్లు నిర్మించిన నేటికీ అవి పని చేయడం లేదు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు ఇంటర్‌నెట్ నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని గిరిజనులు కోరుతున్నారు.

**కూలీలు, సిబ్బందికి ఇబ్బందులు..**

జాతీయ ఉపాధి హామీ పథకంలో కేంద్ర ప్రభుత్వం తీసుకోవచ్చునా వి.బి.జి రామజీ సవరణ చట్టంలో ఉపాధి కూలీలకు తిప్పలు తప్పడం లేదు. ఉపాధి హామీ పనులు చేసిన కూలీలు ఉదయం, సాయంత్రం ఉపాధి హామీ పథకంలో పని చేసే ఫీల్ అసిస్టెంట్‌తో పాటు మెట్లు పని చేసిన చోట కూలీల ఫోటోలను తీయాల్సి వస్తుంది. ఆదిలాబాద్ జిల్లాలోని మారుమూల గిరిజన గ్రామాల్లో సాంకేతిక లోపం కారణంగా ఉపాధి హామీ పనులు చేసిన కూలీల చిత్రాలు తీయాలంటే ఫోన్ సాంకేతికాలతో పాటు ఆన్లైన్ సిగ్నల్ సైతం రావాలి. జిల్లాలోని ఆదిలాబాద్ రూరల్, ఉట్నూర్, గాదిగూడ, నార్నూర్, సిరికొండ, బజారత్నూర్, ఇచ్చోడ, బేల తదితర మండలాల పరిధిలోని మారుమూల గిరిజన గ్రామాల్లో జాతీయ ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. కూలీల ఫోటో క్యాప్చరింగ్ చేసి, అప్లోడ్ చేయవలసి ఉంది. కూలీల ఫోటోలు క్యాప్చరింగ్ చేసిన తర్వాత ఆన్లైన్లో అప్లోడ్ చేయకుంటే ఆరోజుకు కూలీలకు వేతనాలు రానే రావు. ఉపాధి హామీ పథకంలో పని చేసే కూలీల చిత్రాలను ఫోటో క్యాప్చరింగ్ చేసినందుకు ఉపాధి హామీ పథకంలో పనిచేసే మెట్లతో పాటు ఫీల్ అసిస్టెం ట్లు వ్యవసాయ చైన్‌లలోని పందిళ్ళతో పాటు గుట్టలు, చెట్లు ఎక్కవలసిన పరిస్థితి ఆదిలాబాద్ జిల్లాలో ఉంది. ప్రతి మండలంలోని మారుమూల గ్రామంలో సాంకేతిక లోపం కారణంగా ఉపాధి హామీ పథకంలో రోజువా రి కూలీలుగా పని చేస్తున్న వారికి సక్రమంగా కూలి వేతనాలు సైతం అందడం లేదని కూలీలు వాపోతున్నారు.. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన గ్రామాల్లో దుస్థితిని పరిగణలోకి తీసుకొని ఫోటో క్యాప్చరింగ్ లేకుం డా ఉపాధి పనులు కల్పించి.. ఉపాధి పనుల కోసం వలస పోకుండా చర్యలు తీసుకోవాలని ఉపాధి హామీ కూలీలు కోరుతున్నారు.

**ఇంటర్నెట్ ఏర్పాటుకు కృషి**

ఆదిమ గిరిజన తెగల గ్రామాల్లో గిరిజనులకు సమాచారం కోసం ఇంటర్నెట్ అందేలా కృషి చేస్తాం. పీఎం జన్మన్ యోజనలో టవర్ల ఏర్పాటుకు బిఎస్ఎన్ఎల్ అధికారులకు గ్రామాల వివరాలను పంపించాం.

అంబాజీ జాదవ్ డీడీ ఉట్నూర్, ఐ.టి.డి.ఏ.

## ఫోన్ మెసేజ్ రాలేదు.. ఖాతాలో జమ కాలేదు.. చేనులో రైతుల నిరసన

**ఆదిలాబాద్, మార్చి 15 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ రూరల్ మండలంలోని మాలే బోరిగాం గ్రామ ఆదివాసులు రేవంత్ సరార్ రైతు భరోసా నిధులు వేయకపోవడంపై ఆదివారం నిరసన తెలిపారు. 'చేనులో ఒక చేతిలో పాస్‌బుక్-మరో చేతిలో సెల్‌ఫోన్'తో నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఆదిలాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు విజ్జగిరి నారాయణ మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల వేళ రేవంత్‌రెడ్డి అనేక హామీలు ఇచ్చి అమలు చేయడంలో విఫలం అయ్యారని మండిపడ్డారు. పట్టా రైతులతోపాటు కౌలు రైతులకు కూడా ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని చెప్పారు. అదేవిధంగా వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.12 వేలు ఇస్తామని చెప్పి అందరిని మోసం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ డైరెక్టర్ మెస్రం పరమేశ్వర్, గెడం రాము, మోతిరామ్, కుమ్ర రాజు పటేల్, మాజీ సర్పంచ్ కుమ్ర గంగాదేవి, మహాజాన్ సేడ్మకి ఆనంద్‌రావు పాల్గొన్నారు.



## నిర్మల్‌లో సినీనటి ఐశ్వర్య సందడి

**నిర్మల్, మార్చి 15 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా కేంద్రంలో 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ ఆదివారం సందడి చేశారు. రానాపూర్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన నిర్మల్ వండర్ ల్యాండ్ ప్రదర్శనను ఎమ్మెల్యేలు మహేశ్వర్‌రెడ్డి, ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేలతో కలిసి ప్రారంభించారు. నిర్మల్ పట్టణం అంటే నాకు ఎంతో గౌరమని.. నిర్మల్ రావడం చాలా సంతోషం కలిగించిందని సినీనటి పేర్కొన్నారు. నిర్మల్ జిల్లాలో వండర్ ల్యాండ్ వినోదం కోసం ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు.




# అవగాహనతోనే 'వినియోగదారుల' రక్షణ

- జిల్లా వినియోగదారుల కమిషన్ జడ్జి జబేజ్ శామ్యూల్
- జిల్లాలో 1600 కేసుల పరిష్కారం.. బాధితులకు అండగా నిలిచిన కమిషన్
- వస్తువులు కొన్నాక రశీదులు, వారంటీ కార్డులు భద్రపరుచుకుంటేనే న్యాయం
- నకిలీ విత్తనాలు, ఎరువుల వల్ల నష్టపోతే కమిషన్‌ను ఆశ్రయించి పరిహారం పొందవచ్చు
- గోండు, కొలాం, లంబాడీ భాషల్లో చట్టాలపై ప్రచారం - - మండలాల వారీగా సంఘాల ఏర్పాటు
- 2024 వరకు నమోదైన కేసుల్లో ఒక్కటి కూడా పెండింగ్‌లో లేకుండా పరిష్కారం

**ఆదిలాబాద్, మార్చి 15 (ప్రభాత సమాచారం)**

ప్రజలందరూ వినియోగదారుల చట్టాలపై అవగాహన కలిగి ఉన్నప్పుడే వ్యాపారులు చేసే మోసాల నుంచి రక్షించుకో వచ్చని ఆదిలాబాద్ జిల్లా వినియోగదారుల కమిషన్ జడ్జి జబేజ్ శామ్యూల్ తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వినియోగదారుల సంఘాల సమైక్య ఆధ్వర్యంలో ఆదిలాబాద్ మండలంలోని చాందా గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఆదివారం నిర్వహించిన వినియోగదారుల అవగాహన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గత ఎనిమిది సంవత్సరాల కాలంలో ఆదిలాబాద్ జిల్లాలో వినియోగదారులకు సంబంధించిన సుమారు 1600 కేసులను పరిష్కరించినట్లు ఆయన తెలిపారు. ఈ కేసుల్లో వందలాది మంది వినియోగదారులకు కమిషన్ ద్వారా న్యాయం జరిగిందన్నారు. ముఖ్యంగా కరెంట్ షాక్ వల్ల మృతి చెందిన బాధిత కుటుంబాలకు రూ.6 లక్షల వరకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలంటూ ఆదేశాలు జారీ చేసినట్లు వివరించారు. అలాగే ఇన్సూరెన్స్, రియల్ ఎస్టేట్ వంటి రంగాలకు సంబంధించిన అనేక కేసులు కూడా పరిష్కరించినట్లు తెలిపారు. వినియోగదారులు ఎలాంటి సమస్యలు ఎదురైనా సరైన ఆధారాలతో జిల్లా వినియోగదారుల కమిషన్ కార్యాలయాన్ని సంప్రదిస్తే అక్కడి సిబ్బంది తగిన సలహాలు, సూచనలు అందిస్తారని చెప్పారు. ఏదైనా వస్తువులు కొనుగోలు చేసినప్పుడు వాటికి సంబంధించిన రసీదులు, వారంటీ కార్డులు వంటి పత్రాలను తప్పనిసరిగా భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతి సంవత్సరం పంటలు వేసే రైతులు సీడ్స్, ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేసిన తరువాత అవి నాణ్యతలేక పంటలు పాడైతే వినియోగదారుల కమిషన్‌లో కేసు నమోదు చేసి న్యాయం పొందవచ్చని తెలిపారు. 2019 వినియోగదారుల పరిరక్షణ చట్టం వినియోగదారులకు ఎంతో అనుకూలంగా ఉందని పేర్కొన్నారు. 2024 వరకు నమోదైన కేసుల్లో ఒక్కటి కూడా పెండింగ్‌లో లేకుండా నిర్దేశిత సమయంలో విచారించి పరిష్కరించినట్లు తెలిపారు. 2018లో రైతులకు సంబంధించిన 1080 కేసులు సుప్రీంకోర్టుకు వెళ్లగా, వాటిని జిల్లా వినియోగదారుల కమిషన్‌లోనే విచారణకు పెట్టాలని సుప్రీంకోర్టు సూచించినట్లు ఆయన వివరించారు. ఇప్పటివరకు కొంతమంది కేసుల్లో పక్షాలు హాజరుకాలేదని తెలిపారు. తాము నిజాయితీగా, అంతఃకరణ శుద్ధితో తీర్పులు ఇస్తూ వినియోగదారులకు సేవలందిస్తున్నామని అన్నారు. ఎవరైనా అన్యాయం జరిగిందని భావిస్తే తప్పకుండా వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించి న్యాయం పొందవచ్చని సూచించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా వినియోగదారుల సంఘాల సమైక్య అధ్యక్షుడు విమోహన్ మాట్లాడుతూ, వినియోగదారులకు అవగాహన కల్పించేందుకు ఇప్పటివరకు అనేక సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని చెప్పారు. ఆదిలాబాద్ జిల్లా వినియోగదారుల హక్కుల పరిరక్షణ సంఘం జిల్లా అధ్యక్షుడు డీవీఆర్ ఆంజనేయులు మాట్లాడుతూ, 1995లో జిల్లాలో తొలి వినియోగదారుల సంఘాన్ని స్థాపించినట్లు గుర్తుచేశారు. అప్పటి నుంచి వినియోగదారులకు తమ వంతు సేవలు అందిస్తున్నామని తెలిపారు. వినియోగదారుల చట్టాల్లోని ముఖ్యాంశాలు, వినియోగదారుల హక్కుల గురించి ఇప్పటివరకు గిరిజన ప్రాంతాల్లో పూర్తి స్థాయిలో అవగాహన చేరలేదన్నారు. దీనికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి జిల్లా అధికారుల సహకారంతో గిరిజన ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో నివసించే గోండు, కొలాం, లంబాడీ వంటి జాతుల వారికి వారి భాషలోనే వినియోగదారుల చట్టాలపై అవగాహన కల్పించేందుకు కరపత్రాలు, పాటలు, ప్రసంగాల ద్వారా ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే మండలాల వారీగా వినియోగదారుల సంఘాలను ఏర్పాటు చేసి గిరిజనులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వినియోగదారుల సంఘాల ప్రతినిధులు, గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఈ సమ్మర్‌లో కీరా దోస తింటే..!

ప్రభాత సమాచారం, హెల్త్ డెస్క్

కీరా దోసకాయ.. వేసవిలో కీరా దోసకాయ తింటే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ఈ వేసవి కాలంలో నీళ్ళు ఎన్ని తాగిన వెంటనే దాహం వేస్తుంది. కీరా దోసకాయలో వాటర్ కంటెంట్ ఎక్కువగా ఉండటం వలన ఈ కీరా దోసకాయలు శరీరాన్ని డీ హైడ్రేట్ కాకుండా కాపాడుతాయి.



- కీరా దోసకాయ తినడం వలన జీరక్రియ మెరుగుపడుతుంది. మల బద్ధక సమస్యను అరికడుతుంది. అధిక బరువును నియంత్రిస్తుంది. కీరా దోసకాయను ఆహారంలో భాగంలో చేర్చుకోవడం వలన ఆరోగ్య ప్రయోజనాలు కలుగు తాయి. కంటి చూపు మెరుగుప డుతుంది.
- కీరా దోసలో ఫైబర్ ఎక్కువగా ఉండటంతో కడుపులో ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలను తగ్గిస్తుంది. కీరా దోసకాయలో ఉండే విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచుతుంది.కీరా దోసకాయలలో ఉండే విటమిన్ కే వలన ఎముకల సంబంధిత వ్యాధులు రాకుండా ఉంటాయి. మరియు ఎముకలు బలంగా తయారవుతాయి.చర్మ సంబంధిత వ్యాధులు రాకుండా కీరా దోస నివారిస్తుంది. చర్మం ముడతలు రాకుండా సహాయ పడుతుంది. చర్మం పొడిబారకుండా కాంతివంతంగా ఉంటుంది..
- డయాబెటిస్ వ్యాధితో బాధ పడేవారికి కీరా దోసకాయ తినడం వలన మంచి ప్రయోజనం కలుగుతుంది. ఉదయం,మధ్యాహ్నం సమయాల్లో ఆహారంలో కీర దోస కాయను చేర్చుకుంటే మీ షుగర్ కంట్రోల్ అవుతుంది. కీరా దోసకాయలో చాలా పోషకాలు ఉండటం వలన మన ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తుంది. కీరా దోసకాయలను తినటం వలన రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. ఇది గుండె సంబంధిత వ్యాధులు రాకుండా చేస్తుంది.



# అతడి ప్రవర్తనతో నరకం చూశా!



సాధారణంగా వివాదాలకు దూరంగా ఉండే హీరోయిన్ లావణ్య త్రిపాఠి తాజాగా సినీ పరిశ్రమలో తనకు ఎదురైన ఒక చేదు అనుభవం గురించి మాట్లాడి సంచలనం రేపింది. ముఖ్యంగా ఇండస్ట్రీలో ఉండే చీకటి కోణాలు, మహిళలు ఎదుర్కొనే ఇబ్బందుల గురించి ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. కరోనా సమయంలో తాను ఒక తమిళ సినిమా ఒప్పుకున్నానని లావణ్య త్రిపాఠి వెల్లడించింది. అయితే ఆ సినిమా షూటింగ్ సమయంలో దర్శకుడి ప్రవర్తన తనకు ఏమాత్రం నచ్చలేదని ఆమె తెలిపింది. షూటింగ్ స్పాట్‌లో తాను సురక్షితంగా లేనట్టుగా అనిపించడంతో పాటు అసౌకర్యంగా భావించానని పేర్కొంది. ఈ పరిస్థితుల్లో ధైర్యంగా ఆ ప్రాజెక్ట్ నుంచి తప్పుకోవాలని నిర్ణయం తీసుకున్నానని లావణ్య చెప్పింది. అయితే సినిమా నుంచి బయటకు వచ్చిన తర్వాత పరిస్థితులు మరింత క్లిష్టంగా మారాయని ఆమె తెలిపింది. సదరు దర్శకుడు, నిర్మాతలు తనను టార్గెట్ చేసి పత్రికల్లో తప్పుడు కథనాలు రాయించారని, అంతేకాకుండా తనపై కేసులు కూడా పెట్టారని ఆమె ఆరోపించింది. ఆ సమయంలో తనకు ఎవరూ మద్దతుగా నిలవలేదని, తీవ్ర మానసిక వేదనను అనుభవించానని లావణ్య ఆవేదన వ్యక్తం చేసింది. ఈ వ్యాఖ్యలు బయటకు రావడంతో నెటిజన్లు, సినీ అభిమానులు ఈ అంశంపై చర్చిస్తున్నారు. ఇండస్ట్రీలో మహిళలు ఎదుర్కొనే సమస్యలపై మరోసారి చర్చ మొదలైంది. ఇక లావణ్య త్రిపాఠి సినిమాల విషయానికి వస్తే, మెగా హీరో వరుణ్ తేజ్‌తో వివాహం తర్వాత ఆమె నటిస్తున్న తొలి చిత్రం 'సతీ లీలావతి'. ఈ చిత్రానికి తాతినేని సత్య దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాలో దేవ్ మోహన్ హీరోగా నటిస్తున్నారు. ఆనంది ఆర్ట్స్ సమర్పణలో రూపొందుతున్న ఈ చిత్రం ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకుంది. వాస్తవానికి ఈ నెలలోనే సినిమా విడుదల కావాల్సి ఉండగా కొన్ని కారణాల వల్ల వాయిదా పడింది. త్వరలోనే కొత్త విడుదల తేదీని ప్రకటించనున్నట్లు చిత్రబృందం తెలిపింది. పెళ్లి తర్వాత లావణ్య త్రిపాఠి నటిస్తున్న సినిమా కావడంతో ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది.



# డిజె టిల్లు డబుల్ ధమాకా

సిద్ధు జొన్నలగడ్డ సినిమాల విషయంలో వేగం పెంచుతున్నారు. ఆయన ఇప్పటికే 'ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ' ఫేమ్ స్వరూప్ ఆర్ఎస్‌జే దర్శకత్వంలో ఓ చిత్రం చేయనున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇది మే నుంచి సెట్స్‌పైకి వెళ్లనున్నట్లు తెలుస్తోంది. అయితే ఈలోగానే మరో కొత్త సినిమాని పట్టాలెక్కించేందుకు సన్నాహాలు చేస్తున్నారు సిద్ధు. ఓ కొత్త దర్శకుడు చెప్పిన సోషియో ఫాంటసీ కథకు ఆయన పచ్చజెండా ఊపినట్లు సమాచారం. ఈ సోషియో ఫాంటసీ చిత్రంతో పాటు స్వరూప్ ఆర్ఎస్‌జే సినిమాని సిద్ధు ఒకేసారి సమాంతరంగా పూర్తి చేయనున్నట్లు తెలుస్తోంది.



# మోహన్ బాబు ఈజ్ బ్యాక్

కలెక్షన్ కింగ్ మోహన్ బాబు తిరుపతిలో నడుపుతున్న విశ్వవిద్యాలయం 34వ వార్షికోత్సవానికి దర్శకుడు శ్రీకాంత్ ఓదెల హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ మాట్లాడుతూ... "నేను ప్రస్తుతం నాని హీరోగా 'ది ప్యారడైజ్' అనే చిత్రాన్ని రూపొందిస్తున్నాను . అందులో మోహన్ బాబు గారు కూడా నటిస్తున్నారు.ఆయన మా చిత్రంలో షికంజా మాలిక్ పాత్రలో కనిపించనున్నారు. చాలామంది మోహన్‌బాబు గారు చాలా పద్ధతిగా ఉంటారు, ఆయన టైం సెన్స్ అద్భుతంగా ఉంటుంది అని చెబుతూ ఉంటారు. అలా ఉండడం వల్ల ఎన్ని ప్రయోజనాలు ఉంటాయనేది నాకు ఆయనతో షూటింగ్ చేశాక అర్థమైంది. ఆయన చెప్పిన టైంకు షూటింగ్ కి వస్తారు. ఆయనకు షెడ్యూల్ ఉన్న రోజు అందరూ కూడా టైంకు వచ్చేస్తుంటారు. దానివల్ల షూటింగ్ చకచకా జరిగిపోతుంది, నాకు ఏమాత్రం ఇబ్బంది అనిపించదు.ఇప్పటి జనరేషన్ వాళ్ళకి మోహన్ బాబు గురించి పెద్దగా తెలియదు. మా చిత్రంలో ఆయన అద్భుతమైన పాత్రలో కనిపించబోతున్నారు. ఆ పాత్ర ద్వారా ఈ తరం యువతకు కూడా ఆయన అంటే ఏమిటో క్లియర్గా అర్థం అవుతుంది" అని శ్రీకాంత్ చెప్పుకొచ్చాడు. శ్రీకాంత్ బాల్యంలో చదువును నిర్లక్ష్యం చేసినట్లు, ఆ తర్వాత కొన్ని పరిస్థితుల వల్ల చదువు అనేది అన్నిరంగాల్లో ముఖ్యమని తెలుసుకున్నట్లు చెప్పారు. అలాగే అస్సలు చదువును నిర్లక్ష్యం చేయకూడదని చెప్పుకొచ్చారు.

# ధురంధర్ 3 స్క్రిప్ట్ రెడీ!

ధురంధర్ పార్ట్ 1 కొంతకాలం క్రితం విడుదలై సంచలన విజయాన్ని సొంతం చేసుకుంది. రణవీర్ సింగ్ హీరోగా రూపొందిన ఈ చిత్రానికి ఆదిత్య ధర్ దర్శకత్వం వహించారు. విడుదలకు ముందు ఈ చిత్రంపై హిందీ సినిమా పరిశ్రమలో మినహాయిస్తే బయట పెద్దగా అంచనాలు లేవు. కానీ విడుదలైన తర్వాత అద్భుతమైన టాక్ వచ్చింది. దాంతో ఒక్కసారిగా ఈ సినిమాపై జనాల్లో ఆసక్తి పెరిగింది.చాలా రోజులపాటు ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమాకు మంచి కలెక్షన్లు దక్కాయి. ఈ మూవీ 1000 కోట్లకి మించిన వసూళ్లను సొంతం చేసుకుంది. ఈ మూవీ మొదటి భాగం మంచి విజయం సాధించడంతో రెండవ భాగంపై అంచనాలు పెరిగాయి. ఈ సినిమా రెండవ భాగం మార్చ్ 19వ తేదీన విడుదల కానుంది. ఇప్పటికే ఈ చిత్ర బుకింగ్స్ ఓపెన్ కాగా వాటికి మంచి స్పందన లభిస్తుంది.ఈ చిత్ర రెండవ భాగంపై భారీ అంచనాలు ఉండడంతో ఈ మూవీ దర్శకుడు ఆదిత్య ధర్ మరో కొత్త ప్లాన్ వేసినట్లు తెలుస్తోంది. ధురంధర్ చిత్రాన్ని రెండవ భాగంతో ముగించకుండా మూడవ పార్ట్ కి కూడా అవకాశం ఉండేలా ఎండింగ్ ఇవ్వనున్నట్లు, ఇప్పటికే పార్ట్ 3 స్క్రిప్ట్ వర్క్ కూడా ఆదిత్య ధర్ దాదాపు పూర్తి చేసుకున్నట్లు తెలుస్తోంది. ధురంధర్ మొదటి భాగం 1000 కోట్లకు మించిన కలెక్షన్లు రాబట్టడంతో 'ధురంధర్ 2'కి హిట్ టాక్ వస్తే సులభంగా 1500 కోట్లకు మించిన వసూళ్లను రాబడుతుంది అని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.






## ఆ ధనవంతుల కోసమే

# కేంద్ర ప్రభుత్వం పని చేస్తుంది

### లేబర్ కోడ్స్‌ను రాష్ట్రంలో అమలు చేయమని అసెంబ్లీలో ప్రభుత్వం తీర్మానం చేయాలి

### సీపీఎం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు

**మంచిర్యాల, మార్చి 15 (ప్రభాత సమాచారం)**
ప్రపంచంలో 10 మంది ధనవంతుల కోసం కేంద్ర బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందని, వారి కంపెనీలకు లాభాలు చేకూర్చడానికి ప్రభుత్వ, అటవీ భూములను కారు చౌకగా కట్టబెడుతుందని సీపీఎం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యు లు బీవి రాఘవులు ఆరోపించారు. ఆదివారం మంచిర్యాల పట్టణంలో సీపీఎం మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెమినార్‌కు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. ఇరు దేశాల యుద్ధంతో సామాన్యులకు గ్యాస్ దొరకడం లేదని, ఓడరేవుల నుంచి కోడిగుడ్ల ఎగుమతి ఆగిపోయిందన్నారు. గ్రానైట్ ఎగుమతి తగ్గిపోయిందని, వంట నూనెలు ధరలు ఇంకా పెరిగిపోయే ప్రమాదం ఉందన్నారు. రాబోయే రోజుల్లో చమురు పెట్రోల్, డిజిల్ కూడా సామాన్యులకు దొరకకుండా పోయే అవకాశం ఉందని హెచ్చరిం చారు. ఆదానీ, అంబానీల కోసమే బీజేపీ పని చేస్తుందని, అటవీ భూములను లాక్కోవడానికి అటవీ హక్కు చట్టంలో మార్పు చేసిందన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీజేపీ తెచ్చిన లేబర్ కోడ్స్ రాష్ట్రంలో అమ లు చేయమని అసెంబ్లీలో తీర్మానం చేయాలనీ డిమాండ్ చేశారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం నేడు పేదలు జీవనోపాధి అయినా ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తు చట్టంలో మార్పు తెచ్చి పేదలను ఇంకా పేదలుగా మార్చే కుట్ర కేంద్ర బీజేపీ చేస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారి రవి కుమార్ అన్నారు. లేబర్ కోడ్‌ల వల్ల కార్మికుల కు నష్టం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ళ ఆశయ్య ఎండి అబ్బాస్, రవీం దర్, జిల్లా కార్యదర్శి సంకె రవి, పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు అశోక్, పున్నం,జి ప్రకాష్, బి చందు, జిల్లా కమిటీ సభ్యులు దుంపల రంజిత్ కుమార్, లింగన్న, రాజారాం మల్లీశ్వరి, ఉమారాణి, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

# గ్యాస్ కృత్రిమ కొరత సృష్టిస్తే వేటు



- జిల్లాలో సరిపడా గ్యాస్, పెట్రోల్ నిల్వలు - స్టాక్ వివరాలు బోర్డులపై ప్రదర్శించాలి
- సిలిండర్ల పంపిణీపై నివేదిక - రోజుకు 2 వేల బుకింగ్స్ పూర్తి చేయాలి
- విద్యాసంస్థలు, హాస్టళ్లకు ప్రాధాన్యత - ముమ్మర తనిఖీలకు ఆదేశం
- రెవెన్యూ, పౌరసరఫరాలు, మున్సిపల్ అధికారులతో ప్రత్యేక బృందాలు -
- ప్లాస్టిక్ క్యాన్లలో పెట్రోల్ వద్దు - అగ్ని ప్రమాదాల దృష్ట్యా ఆంక్షలు..
- ప్రతికూల వార్తలపై వెంటనే స్పందించాలని అధికారులకు కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ హరిత ఆదేశం

**ఆసిఫాబాద్, మార్చి 15 (ప్రభాత సమాచారం)**
గృహ అవసరాలకు కేటాయించిన డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వ్యాపార, వాణిజ్య అవసరాలకు వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వసంత లక్ష్మి, కాగజ్‌నగర్ డీఎస్పీ వహీదుద్దీన్ లతో కలిసి హాజర య్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డొమెస్టిక్ సిలిండర్లను వ్యాపార అవసరాలకు వినియోగితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలి పారు. ఈ విషయమై జిల్లా రెవెన్యూ, పౌరసరఫరాలు, మున్సిపల్ శాఖల అధికారులు జిల్లా వ్యాప్తంగా విస్తృతస్థాయి తనిఖీలు చేపట్టాలని, ప్రస్తుతం జిల్లాలో ఎల్ పి జి, పెట్రోల్ కొరత లేదని తెలిపారు. ఎల్పీజీ గోదాముల, పెట్రోలు బక్కుల వద్ద స్టాకు వివరాలను పట్టికలో ప్రదర్శించాలని, కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోజుకు 2 వేల చొప్పున బుకింగ్ చేసుకున్న వారికి సిలిండర్లు అందించడం జరుగుతుందని, ప్రతిరోజు ఎల్పీజీ సిలిండర్ల నిల్వలు, పంపిణీ వివరాలతో నివేదిక అందించాలని తెలిపారు. విద్యాసంస్థలు, వసతి గృహాలు, గురుకులాల అవసరాలకు సరిపడా సిలిండర్లు అందిం చాలని, హోటల్లు, రెస్టారెంట్లు, వీధి వ్యాపారులు ఎట్టి పరిస్థితులలో డొమెస్టిక్ సిలిండర్‌లను వ్యాపారానికి వినియోగించరాదని తెలిపారు. పెట్రోల్ బంకులలో పెట్రోల్ ను ప్లాస్టిక్ క్యానులలో పోయరాదని తెలిపారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలలో 45 రోజులు, పట్టణ ప్రాంతాలలో 25 రోజుల సిలిండర్ల బుకింగ్ గడువు ఉందని, పత్రికలు, మీడియా/సోషల్ మీడియాలో వచ్చే ప్రతికూల కథనాలపై వెంటనే స్పందించి అదే రోజు జిల్లా పౌర సంబంధాల అధికారికి రిజాయిండర్లను సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రవాణా, అగ్నిమాపక, సంక్షేమ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎల్పిజి డీలర్లు, పెట్రోల్ బంకుల యజమానులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## క్యాతనపల్లి మున్సిపాలిటీపై

# బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం

### మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్

**మంచిర్యాల, మార్చి 15 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీపై బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తామని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తెలిపారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో మెజారిటీ స్థానాలు బీఆర్ఎస్-సీపీఐ కూటమి గెలుచు కుందని పేర్కొన్నారు. మెజారిటీ స్థానాలు గెలుచుకున్నప్పటికీ చైర్‌పర్సన్ ఎన్ని జరకుండా కాంగ్రెస్ కుట్రలు పన్నుతుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా బనాయించిన కేసు నేపథ్యంలో రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌కు ఆదివారం బాల్క సుమన్ హాజరయ్యారు. అనంతరం బాల్క సుమన్ మాట్లాడుతూ.. ప్రజాతీర్పునకు వ్యతిరేకంగా దౌర్జన్యంగా చైర్మన్ పీఠం దక్కించుకోవాలని మంత్రి వివేక్ వెంకటస్వామి కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. గత నెల 16, 17వ తేదీల్లో చైర్‌పర్సన్ ఎన్నిక జరకుండా వివేక్ అడ్డుకున్నారని తెలిపారు. తనతో సహా 25 మంది బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టారని అన్నారు. రెండ ేళ్లలో సింగరేణి సంస్థను కాంగ్రెస్ ప్రభుత్వం సర్వనాశనం చేసిందని విమర్శించారు. మందమర్రి ఏరియాలో కాసిపేట-2 ఇంక్లైన్ బొగ్గు గని తెచ్చిన ఘనత బీఆర్ఎస్‌దే అని బాల్క సుమన్ తెలిపారు. సింగరేణి ఏరియాలో మూడు వేల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చిన ఘనత నాటి సీఎం కేసీఆర్‌దే అని స్పష్టం చేశారు. మంత్రి వివేక్‌కు ఈ ప్రాంతంపై ప్రేమ ఉంటే కొత్త భూగర్భ గనులు తీసుకురావాలని సూచించారు. హైకోర్టు తీర్పు ప్రకారం క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్‌పర్సన్ ఎన్నికను అధికారులు ప్రజాస్వామ్య బద్ధంగా నిర్వహించాలని కోరారు.

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
తెలుగులో తప్పులు లేకుండా రాయగలిగి సామాజిక స్పృహతో స్పందించే ఉత్సహం, అవినీతి, అక్రమాలు వెలికితీసే ధైర్యం, ప్రశ్నించే తత్వం ప్రజా సమస్యలను వెలికితీసి పాత్రికేయ వృత్తిలో రాణించాలనే ఆసక్తి మీలో ఉందా.. ఆ అవకాశాన్ని ప్రభాత సమాచారం దినపత్రిక కల్పిస్తుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాలోని మండల కేంద్రాల్లో, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో విలేకరులుగా పనిచేసేందుకు ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
సయ్యద్ కరీం, ఎడిటర్ - ప్రభాత సమాచారం తెలుగు దినపత్రిక
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

# గ్రామాల అభివృద్ధికే ప్రగతి ప్రణాళిక

**ఉట్నూర్, మార్చి 15 (ప్రభాత సమాచారం)**
మారుమూల గ్రామాల అభివృద్ధి కోసం ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక.. 99 రోజుల కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఆదివారం ఉట్నూర్ మండల కేంద్రంలోని మేజర్ గ్రామ పంచాయతీ కార్మికులను సన్మానించారు. అనంతరం సర్పంచ్ అనిత జాదవ్‌తో కలిసి పాత బస్టాండ్ ప్రాంతంలో మరుగుదొడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేసి, పనులు ప్రారంభించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామ పంచాయతీ కార్మికుల సేవలు అమోఘమని గుర్తు చేశారు. పంచాయతీ కార్మికులు ఉదయం లేవగానే వారికి కేటాయించిన వార్డులను శుభ్రం చేయడంతో పాటు మురికికాలువలు శుభ్రం చేస్తూ, ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా నిత్యం పని చేస్తున్నారని గుర్తు చేశారు. చెత్తను ఎక్కడబడితే అక్కడ పడేయకుండా గ్రామ పంచాయతీ వారు ఏర్పాటు చేసిన కుండీల లో చెత్తని వేయాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పంచాయతీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

